
# వేగంగా ఇంగ్లీషు నేర్చుకుందాం రండి!



## ఇంగ్లీషు

- నేర్చుకోవడానికి
- మాట్లాడటానికి
- చదవటానికి
- వ్రాయటానికి
- అర్థం చేసుకోవటానికి

నిత్ర పబ్లికేషన్స్

# INDEX

Alphabet - ఇంగ్లీషు వర్ణమాల ........ 1

తెలుగు వర్ణమాల ఇంగ్లీషులో ఈ విధంగా ఉంటుంది ........ 3

తెలుగు గుణింతాలకు ఇంగ్లీషు అక్షరాలు ........ 3

ఒత్తులు ........ 9

నాలుగో బడిలోని ఇంగ్లీషు వ్రాత అక్షరాలు నాలుగు గీతల మధ్య ఇమిడే విధానం ........ 10

వ్రాత అక్షరాలు గీతల మధ్య వ్రాసే విధానం ........ 11

NUT - NUTS ........ 13

PARTS OF SPEECH - భాషాభాగములు ........ 14

SOME SOUNDS - కొన్ని ధ్వనులు ........ 16

DISUSED - UNUSED - MISUSED ........ 20

MOVEMENTS OF ANIMALS - జంతువుల కదలికలు ........ 21

YOUNG ONES OF ANIMALS - జంతువుల పిల్లలు ........ 22

CRIES OF REPTILES - ప్రాకెడు జంతువుల అరుపులు ........ 23

Model Auxiliary word 'Dare' ........ 23

CRIES OF BIRDS - పక్షుల అరుపులు ........ 25

DWELLING OF ANIMALS - జంతువుల నివాసాలు ........ 26

TIME - కాలము ........ 27

# ALPHABET - ఇంగ్లీషు వర్ణమాల

ఇంగ్లీషు భాషలో 26 అక్షరాలు ఉన్నాయి. వీటిని alphabet (ఆల్ఫబెట్) అంటారు. తెలుగులో వర్ణమాల అంటారు. ఇవి 4 రకాలు. Print letters (అచ్చు) అక్షరాలు రెండు రకాలు, రాయటానికి (Script) అక్షరాలు రెండు రకాలు ఉన్నాయి. ఇవి Capital letters మరియు Small letters లలో ఉంటాయి.

## 1వ - బడి అక్షరములు (పెద్ద అక్షరములు) (Capital Letters)

| ఎ | బి | సి | డి | ఇ | ఎఫ్ | జి |
|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G |

| హెచ్ | ఐ | జె | కె | ఎల్ | ఎం | ఎన్ |
|---|---|---|---|---|---|---|
| H | I | J | K | L | M | N |


| ఓ | పి | క్యు | ఆర్ | ఎస్ | టి | యు |
|---|---|---|---|---|---|---|
| O | P | Q | R | S | T | U |


| వి | డబ్ల్యు | ఎక్స్ | వై | జడ్ |
|---|---|---|---|---|
| V | W | X | Y | Z |


| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ట<br>ta | టా<br>taa | టి<br>ti | టీ<br>tee | టు<br>tu | టూ<br>too | టె<br>te | టే<br>te | టై<br>tai |
| టొ<br>to | టో<br>to | టౌ<br>tow (u) | ట్ల<br>tla | ట్న<br>tna | ట్మ<br>tma | ట్త<br>tta | ట్య<br>tya | ట్ర<br>tra |
| ట్వ<br>tva | ట్ప<br>tpa | ట్స<br>tsa | ట్ట<br>tha | టృ<br>tru | టౄ<br>troo | టం<br>tam | టః<br>tah | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| డ<br>da | డా<br>daa | డి<br>di | డీ<br>dee | డు<br>du | డూ<br>doo | డె<br>de | డే<br>de | డై<br>dai |
| డొ<br>do | డో<br>do | డౌ<br>dow (u) | డ్ల<br>dla | డ్న<br>dna | డ్మ<br>dma | డ్త<br>dta | డ్య<br>dya | డ్ర<br>dra |
| డ్వ<br>dva | డ్ప<br>dpa | డ్స<br>dsa | డ్డ<br>dha | డృ<br>dru | డౄ<br>droo | డం<br>dam | డః<br>dah | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| న<br>na | నా<br>na | ని<br>ni | నీ<br>nee | ను<br>nu | నూ<br>noo | నె<br>ne | నే<br>ne | నై<br>nai |
| నొ<br>no | నో<br>no | నౌ<br>now (u) | న్ల<br>nla | న్న<br>nna | న్మ<br>nma | న్త<br>nta | న్య<br>nya | న్ర<br>nra |
| న్వ<br>nva | న్ప<br>npa | న్స<br>nsa | న్డ<br>nda | నృ<br>nru | నౄ<br>nroo | నం<br>Nam | నః<br>Nah | |






























'గ్' కోసం **g** ని వాడతాము. **good** (గుడ్)

'జ్' కోసం **j** ని వాడతాము. **jam** (జామ్)

అయితే అనేక చోట్ల 'జ'కు **g** ని కూడా వాడతాము.

**germ** (జర్మ్), **generation** (జనరేషన్)

'క్' కోసం ఇంగ్లీషు (రోమన్) వర్ణమాలలో **c, k, q** అక్షరాలు వాడతాము.

అప్పుడప్పుడు 'క్' కోసం **ck** ను కూడా వాడతాము **block** (బ్లాక్)

**c** ని 'స్' గా కూడా ఉచ్చరిస్తారు **cease** (సీజ్)

'వ్' కోసం ఇంగ్లీషులో **v, w** వాడతాము. **very** (వెరి), **wall** (వాల్)

# NUT - NUTS



**NUT :** అంటే నట్టు – బోల్టును బిగించటానికి ఉపయోగించేది. లోపల గింజ ఉండి తినతగిన పండు. తల, తెలివితక్కువ వాజమ్మ, ఒక విషయంపై విపరీతమైన వ్యామోహం ఉన్నవారు అనే అర్థాలు ఉన్నాయి.

**Spread the nut mixture evenly over the top of sweet**

గింజ మిశ్రమాన్ని తీపి పదార్థంపైన సమానంగా విస్తరించండి

**The *nut* is not properly fitted.**

ఈ నట్టు సరిగా బిగించబడలేదు.



**The lady hit her *nut* on the wall.**

ఆమె తన తలను గోడకేసి బాదుకొన్నది.

**NUTS** అంటే ఒకవిషయంపై చాలా ఉత్సాహం కలిగిం ఉండటం. ఒకరిపైన అపరిమితమైన ప్రేమను కలిగి ఉండటం అనే అర్థం.

**She's beautiful. I'm *nuts* about her.**



# PARTS OF SPEECH - భాషాభాగములు

English భాషలోని మాటలన్నియు, వాక్యములో అవి చేయు పనులను బట్టి ఎనిమిది విధములుగా భాగింపబడినది. ఆ విధములకే Parts of Speech (భాషాభాగములు) అని పేరు. అవి : 1. Noun (నామవాచకము) 2. Verb (క్రియ) 3. Pronoun (సర్వనామము) 4. Adjective (విశేషణము) 5. Adverb (క్రియావిశేషణము) 6. Preposition (విభక్త్యర్ధ పదము) 7. Conjuction (సముచ్ఛయము) 8. Interjection (భావోద్రేక ప్రకటనార్ధకము)

**1.Noun (నౌన్) :** మనుష్యులు, జంతువులు, పట్టణములు, నదులు, దేశములు మొదలైన వాటి పేర్లను తెలుపు పదములను నామవాచకములు Nouns అంటారు. ఉదా : Satyanarayana (వ్యక్తి పేరు); India (దేశము పేరు); Krishna (నది పేరు); Vijayawada (పట్టణము పేరు).

**2.Pronoun (ప్రొనౌన్) :** Noun కి బదులుగా వాడేదే Pronoun. Rama అనేది noun ఒక వాక్యం వ్రాస్తున్నప్పుడు ప్రతీసారి Rama అని వ్రాయకుండా దాని బదులు he అని వాడవచ్చును. అలాగే స్త్రీలకు she అని, pen, pencil లాంటి వస్తువులకు it అని వాడుతారు. కాబట్టి (1) He (2) She (3) It (4) They ఇవన్నీ Pronouns.

**3.Adjective (ఎడ్జెక్టివ్) :** నామవాచకము యొక్క గుణమునుగాని, పరిమితినిగాని, సంఖ్యనుగాని తెలియజేయు పదములను విశేషణము Adjective అంటారు. ఒక వ్యక్తి గురించి గానీ, ఒక స్థలాన్ని గురించిగానీ, ఒక వస్తువుని గురించి గానీ కొత్త సమాచారాన్ని తెలియచేస్తుంది.

ఉదా : The Earth is **round** – భూమి గుండ్రముగా ఉన్నది.

**4.Verb (వెర్బ్) :** చేతలను, స్థితులను, కలిగి ఉండుటను తెలియజేయు పదములను వెర్బ్ (క్రియ) అంటారు. "The cow eats grass" "The man saw the dog" అను వాక్యములలోని eats, saw అను మాటలు

# SOME SOUNDS - కొన్ని ధ్వనులు

1. గంటలు గణగణ మోగుతాయి.

   Bells ring

2. ఆకులు గలగల మంటాయి

   Leaves rustle

3. లోహాలు ఖంగ్ మంటాయి

   Metals ring

4. లౌడ్ స్పీకరు గోల చేస్తుంది

   Loud speaker blares

5. మంట చిటపట మంటుంది

   Fire crackles

6. చేతులు చప్పట్లు కొడతాయి

   Hands clap

7. గిట్టలు (డెక్కలు) దబదబమంటాయి.

   Hooves thunder

8. పిల్లలు అస్పష్టంగా మాట్లాడతారు.

   Babies lisp

9. ఈలలు ఊదుతారు.

   Whistles/bugles blow

10. బ్రేకులు కీచుమంటాయి

    Brakes screech

11. తలుపులు కిర్రుమంటాయి.

    Doors creak

## DISUSED - UNUSED - MISUSED




**DISUSED :** ఉపయోగంలో లేని అని అర్థము.

**UNUSED :** ఎప్పుడూ ఉపయోగించని అని అర్థము.

**MISUSED :** వేరే ప్రయోజనం కోసం వాడుకొను అని అర్థము.

**Disused** అంటే ఉపయోగంలో లేని అని. అంటే దేనికోసమైతే తయారు చేశామో ఆ ప్రయోజనం కోసం ఉపయోగంలో లేని అని. దీని ప్రయోగము ఈ విధంగా ఉంటుంది.

**Many disused railway lines have become public footpaths.**

ఉపయోగించని అనేక రైల్వే లైన్లు ప్రజల ఫుట్‌పాత్‌లుగా మారాయి.

**Unused** అంటే ఎప్పుడూ ఉపయోగించని అని, ఎప్పుడూ వాడని అని అర్థము.

**She received a refund on the unused tickets.**

ఉపయోగించని టిక్కెట్లపై ఆమెకు వాపసు లభించింది.

**Misused** అంటే దురుపయోగం చేయు లేదా నిర్లక్ష్యంగా ఉపయోగించు లేదా వేరే ప్రయోజనం కోసం వాడుకొను అని అర్థము.

**He misused public funds to build his home.**

అతను తన ఇంటిని నిర్మించడానికి ప్రజా నిధులను దుర్వినియోగం చేశాడు.

# MOVEMENTS OF ANIMALS
# జంతువుల కదలికలు

| | | | |
|---|---|---|---|
| గుర్రాలు | (horses) | పరుగెడతాయి. | Gallop |
| ఎద్దు | (Bulls) | పరుగెడతాయి. | Run |
| తేనెటీగలు | (Bees) | ఝుమ్మని ఎగురుతాయి. | Flit |
| గ్రద్దలు | (Eagles) | తన్నుకొనిపోతాయి. | Swoop |
| గొర్రెలు | (Lambs) | గంతులు వేస్తాయి. | Frisk |
| కోతులు | (Monkeys) | చెట్లు ఎక్కుతాయి. | Climb |
| పాములు | (Snakes) | ప్రాకుతాయి. | Crawl |
| పిల్లులు | (Cats) | చప్పుడు చేయకుండా నడుస్తాయి. | Steal |
| గాడిదలు | (Donkeys, Ases) | నెమ్మదిగా నడుస్తాయి | Trot |
| కాకులు | (Crows) | రెక్కలు క్రిందికి, పైకి ఆడిస్తాయి. | Flap |
| పక్షులు | (Birds) | ఎగురుతాయి | Fly |
| జింకలు (లేళ్ళు) | (Deer) | గంతులు వేస్తాయి | Bounce |
| ఏనుగులు | (Elephants) | హుందాగా నడుస్తాయి | Amble |
| కుందేళ్లు | (Rabbits) | గంతులు వేస్తాయి | Leap |
| తోడేళ్లు | (Wolves) | పెద్ద అంగలతో గంతులు వేస్తాయి | Leap |

**ON TIME** (ఆన్ టైమ్) అంటే టైముకి (సమయానికి రావటం). ఉదాహరణకు ఒక రైలు ఉదయం 10 గంటలకు రావలసి ఉన్నదనుకోండి ఆ రైలు సమయానికి కరెక్టుగా ఉదయం 10.00 గంటలకు వచ్చిందనుకోండి అప్పుడు ఆ రైలు on time లో వచ్చినట్లు.



**IN TIME** (ఇన్‌టైమ్) అంటే అనుకున్న సమయంకంటే కొంచెం ముందుగా రావటం. ఉదాహరణకు ఉదయం 10 గంటల రైలునుఅందుకొనుటకు ఒక వ్యక్తి రైల్వేస్టేషన్ కు ఉదయం 9.48 కే వచ్చాడనుకోండి అప్పుడు అతను in time లో వచ్చినట్లు.



# CRIES OF BIRDS -#పక్షుల అరుపులు

| | | | |
|---|---|---|---|
| తేనెటీగ | (Bee) | ఝుంకారం చేస్తుంది. | hums |
| పక్షులు | (Birds) | కిలకిలమంటాయి. | chirp |
| కోడి | (Cock) | కొక్కరొకో అంటుంది. | crows |
| కోయిల | (Cuckoo, | కూకూ అంటుంది. | cooes |
| | nightingale) | కూకూ అంటుంది. | cooes |
| బాతు | (Duck) | క్వాక్ క్వాక్ అంటుంది. | quacks |
| గ్రద్ద | (Eagle) | కూస్తుంది. | screams |
| భరద్వాజ | (Lark) | పక్షి పాడుతుంది. | sings |
| కోడిపెట్ట | (Hen) | "కెక్కె" అంటుంది. | cackles |
| కాకులు | (Crows) | "కా కా" అంటాయి. | caws |
| గుడ్లగూబ | (Owl) | కేకలు వేస్తుంది. | hoots |
| చిలుక | (Parrot) | పలుకుతుంది. | speaks |
| పావురం | (Pigeon) | కూస్తుంది. | cooes |
| పిచ్చుక | (Sparrow) | కిచకిచ మంటుంది. | twitters |
| కందిరీగ | (Wasp) | ఝుంకారం చేస్తుంది. | hums |
| ఉష్ట్రపక్షి | (Ostrich) | అరుస్తుంది. | gobbles |
| రాబందు | (Vulture) | అరుస్తుంది. | screams |
| ఈగ | (Fly) | ఝుంయ్ మంటుంది. | buzzes |
| కుమ్మరి పురుగు | (Beetle) | చట చట అంటుంది. | drones |

# CENSER - CENSOR - CENSURE








**CENSER** అంటే అగరవత్తులు, కర్పూరం మొదలైన వాటిని ఉంచి కాల్చే పాత్ర.

**CENSOR** అంటే అభ్యంతరకరమైన చిత్రాలను, విషయాలను తొలగించటానికి ఉద్దేశించిన ప్రభుత్వ అధికారి.

**CENSURE** అంటే అభిశంసించడం లేదా తీవ్రంగా విమర్శించటం అనే అర్థాలున్నాయి.

**He gifted a censer to the Venkateswara temple.**

అతను వెంకటేశ్వరాలయానికి ఒక సాంబ్రాణి పాత్రని బహుమతిగా ఇచ్చాడు.

**Two scenes were cut by the censor.**

రెండు సన్నివేశాలను సెన్సార్ కట్ చేసింది.

**The manager was severely censured for negligence.**

నిర్లక్ష్యం కారణంగా మేనేజర్ తీవ్రంగా నిందించారు.

**Cost (కాస్ట్) :** ఒక వస్తువు తయారు చేయటానికి ఖర్చుపెట్టిన డబ్బును **Cost** అంటారు.

**Price (ప్రైస్) :** తయారు చేసిన వస్తువుని అమ్మినవెల. అంటే వినియోగదారుడు ఆ వస్తువునకు చెల్లించే ధర.

# WORDS DENOTING NATIONALITY
# జాతీయతను తెలిపే పదాలు

| | | |
|---|---|---|
| African | – ఆఫ్రికన్ | – ఆఫ్రికా ఖండవాసి. |
| American | – అమెరికన్ | – అమెరికా ఖండవాసి, అమెరికా దేశస్థుడు. |
| Arabian | – అరేబియన్ | – అరేబియా దేశస్థుడు. |
| Argentine | – అర్జెంటైన్ | – అర్జెంటీనా దేశస్థుడు. |
| Asian | – ఏసియన్ | – ఆసియా ఖండవాసి. |
| Australian | – ఆస్ట్రేలియన్ | – ఆస్ట్రేలియా దేశస్థుడు. |
| Austrian | – ఆస్ట్రియన్ | – ఆస్ట్రియా దేశస్థుడు. |
| Belgian | – బెల్జియన్ | – బెల్జియం దేశస్థుడు. |
| Bhutanese | – భూటానీస్ | – భూటాన్ దేశస్థుడు. |
| Bregelian | – బ్రెజీలియన్ | – బ్రెజిల్ దేశస్థుడు. |
| Britisher | – బ్రిటిషర్ | – బ్రిటన్ దేశవాసి, ఆంగ్లేయుడు. |
| Bulgarian | – బల్గేరియన్ | – బల్గేరియా దేశస్థుడు. |
| Burmese | – బర్మీస్ | – బర్మాదేశ వాసి. |
| Cambodian | – కంబోడియన్ | – కంబోడియా దేశవాసి. |
| Canadian | – కెనెడియన్ | – కెనడా దేశవాసి. |
| Ceylonese | – సిలనీస్ | – శ్రీలంక దేశస్థుడు. |
| Chinese | – చైనీస్ | – చైనా దేశస్థుడు. |
| Dutch | – డచ్ | – హాలండ్ దేశీయుడు. |
| Egyptian | – ఈజిప్షియన్ | – ఈజిప్టు దేశీయుడు. |
| English | – ఇంగ్లీష్ | – ఆంగ్లేయుడు. |
| Eskimo | – ఎస్కిమో | – ఎస్కిమో ప్రాంతీయుడు. |
| Etheopean | – ఇథియోపియన్ | – ఇథియోపియా దేశస్థుడు. |

# LOOSE - LOSE

**LOOSE** అంటే స్వేచ్ఛగా వదలు, మాట జారడం, అస్పష్టత మొదలైన ప్రధాన అర్థాలు ఉన్నాయి.

**LOSE** అంటే ప్రమాదవశాత్తు, పొరపాటున చేజార్చుకోవటం, అదుకోలేక పోవటం, ఆటలో ఓడిపోవడం, పారిపోవటం మొదలైన అర్థాలున్నాయి.

**This tooth feels very loose.**

ఈ పన్ను చాలా వదులుగా అనిపిస్తుంది.

**Better lose the saddle than the horse**

గుర్రానికంటే జీనును కోల్పోవటం మంచిది.





# BESIDE - BESIDES

**BESIDE** అంటే పక్క పక్కనే, ఆనుకొని, మరోదానితో పోల్చినప్పుడు, మానసికోద్రేకం వల్ల నిగ్రహం కోల్పోవటం.

**Come and sit here beside me.**

వచ్చి ఇక్కడ నా పక్కన కూర్చోండి.

**Besides** అంటే దాంతోపాటుగా, అదనంగా అనే అర్థము.

**I don't want to go; besides, I'm too tired.**

నేను వెళ్ళడానికి ఇష్టపడను అంతేకాకుండా నేను చాలా అలసిపోయాను.

# VOCABULARY పదజాలము

## PLACES - స్థలములు

**Abattoir** (అబటోయిర్) - జంతువధశాల

**Abbey** (అబే) - సన్యాసుల మఠము

**Abode** (ఎబోడ్) - నివాస స్థలము

**Academy** (అకాడమీ) - అకాడమీ, విద్వత్ జనసభ

**Accommodation** (అకామడేషన్) - వసతి

**Aerodrome** (ఎయిరోడ్రోమ్) - విమానకేంద్రము

**Apiary** (ఎపియరీ) - తేనెటీగలు పెంచు స్థలము

**Archives** (ఆర్చివ్స్) - పురాపత్రశాల

**Assembly Hall** (అసెంబ్లీహాల్) - సభా భవనము

**Asylum** (ఎసిలమ్) - ఆశ్రయము, శరణాలయము

**Attic** (ఎటిక్) - అటక

**Aviary** (ఎవియరీ) - పక్షులగూడు

**Bakery** (బేకరీ) - రొట్టెలు చేయుచోటు

**Balcony** (బాల్కనీ) - మేడముందరి వసారా

**Baluster** (బ్లస్టర్) - పిట్టగోడ, స్తంభముల వరుస

**Barracks** (బ్యారాక్స్) - సైన్య నివాసములు

**Basement** (బేస్‌మెంట్) - పునాది, పీఠము

**Basilica** (బాసిలికా) - గొప్ప క్రైస్తవాలయము

**Bathroom** (బాత్‌రూమ్) - స్నానాలగది,

**Bawdhouse** (బాడ్‌హౌస్) - వేశ్యాగృహము

**Each other** అనేది ఇద్దరు వ్యక్తుల గురించిగాని, రెండు వస్తువుల గురించి చెప్పినప్పుడుగాని ఉపయోగించాలి.



**One another** అనేది ఇద్దరి కంటె, రెండు వస్తువుల కంటే ఎక్కువ ఉన్నప్పుడు ఉపయోగించాలి.




Two friends quarrelled with ***each other.***

ఇద్దరు స్నేహితులు ఒకరితో ఒకరు కొట్లాడుకున్నారు.

They all quarelled against ***one another.***

వారందరు పరస్పరం కొట్లాడుకున్నారు.

# SILENT LETTERS - పలకని అక్షరములు

ఇంగ్లిష్‌లో కొన్ని అక్షరాలు (letters) పలుకవు. వీటిని సైలెంట్ లెటర్స్ (silent letters) అంటారు. ఉదాహరణకు 'would' అనే పదాన్ని ఉచ్చారణలో 'ఉల్డ్' అని పలకాలి. కాని దీని ఉచ్చారణ 'ఉడ్'గా పలుకుతాము. ఇచ్చట 'l' అనే అక్షరము silent letter అవుతుంది. ఇలా ఉచ్ఛరించకుండా ఉండవలసిన అక్షరము పదాలలో ఎచ్చటైనా రావచ్చును. అంటే ప్రారంభంలో రావచ్చును, మధ్యలో రావచ్చును.

సాధారణంగా P తో ప్రారంభమైన పదము వాటి ప్రక్కన వచ్చే S అక్షరము చాలా సార్లు సైలెంట్‌గా మారుతుంది. ఉదా : Psychology, Psyche (సైకాలజి, సైకి) మొ. ఇదే విధంగా Kn తో ప్రారంభమయ్యే పదాలలో K అనే అక్షరం సైలెంట్ అయి, N అనే అక్షరం మాత్రమే పలుకుతుంది. ఉదా : Knock (నాక్), Know (నో), Knob (నాబ్), Knight (నైట్), Knife (నైఫ్). ఈ విధంగా సైలెంట్‌గా పలికే పదాలను సాధ్యమైనంత ఎక్కువగా సేకరించి, ఆ పదం ప్రక్కనే ఆ పదాన్ని తెలుగులో ఎలా ఉచ్ఛరించాలో తెలియజేయబడింది. ఆ పదాలలో ఏ అక్షరం సైలెంట్‌గా మారుతుందో ఆ అక్షరాన్ని బోల్డ్ రూపంలో ఇచ్చుట ఒక క్రమపద్ధతిగా ఇచ్చాము.

## పలకని అక్షరాలు - పదాలు

**A** artistic**a**lly (ఆర్టిస్టికల్లీ) bre**a**d (బ్రెడ్) coco**a** (కొకొ) dramatic**a**lly (డ్రమటికల్లీ) he**a**l (హీల్) logic**a**lly (లాజికల్లీ) music**a**lly (మ్యూజికల్లీ) pe**a**l (పీల్) practic**a**lly (ప్రాక్టికల్లీ) romantic**a**lly (రొమాంటికల్లీ) stoic**a**lly (స్టొకలి) te**a** (టి).

# STREET - ROAD

**STREET** అంటే అటూ ఇటూ ఇళ్ళు ఉన్న రోడ్డునే **Street** అంటాము. అంటే పట్నాలలోని, నగరాలలోని రోడ్లనే **Street** అంటారు.

**ROAD** అంటే ఇళ్ళులేని **Highway** ను **Road** అంటారు.

There were crowds of shoppers in the ***street.***

వీధిలో దుకాణదారుల రద్దీ ఉండేది.




We parked on a side ***road.***

మేము రహదారిపై ఒక పక్క పార్క్ చేసాము.



## POLITE EXPRESSIONS - మర్యాదగా మాట్లాడడం

మనం ఎవరినైనా కలుసుకున్నప్పుడుగాని, ఎవరితోనైనా మాట్లాడేటప్పుడు గానీ ఎలా మాట్లాడాలి? ఎలా పలకరించాలి? మొదటిసారిగా ఒక వ్యక్తిని కలిసి నప్పుడు అతనితో మాట్లాడేటప్పుడు చూపించవలసిన మర్యాద వాటి లక్షణాలు మొదలైన విషయాలు ఈ క్రింద వివరించబడ్డాయి.

1. **Common Way of Greeting :** ఒక వ్యక్తిని మనం కలిసినప్పుడు ఈ క్రింది విధంగా పలకరించాలి. ఈ పలకరింపు ఆ రోజులో టైమును బట్టి ఉంటుంది.

   **(a) Good morning -** ఉదయం 6 గంటలనుండి 12 గంటల వరకు.

   **(b) Good afternoon -** మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంకాలం 4 గంటలవరకు.

   **(c) Good evening -** సాయంకాలం 4 గంటల నుండి 6 లేక 7 గంటల వరకు.

   **(d) Good night -** సాయంకాలం 7 గంటలనుండి రాత్రి పడుకునే వరకు లేక అర్ధరాత్రి వరకు.

2. **Close friends ని, relatives ని కలిసినప్పుడు :**

   **(a) Hi !** **(b) Hello !** **(c) Hallo !**

3. **Parting time : స్నేహితులదగ్గరనుండి గాని, బంధువుల దగ్గరనుండి గాని, ఇతరుల నుండిగాని విడిపోయేటప్పుడు :**

   **(a) Good-bye** **(b) Bye or Bye - bye**

   **(c) See you** **(d) Cheerio** **(e) Tata**

# SAY - TELL

**SAY :** Speech సంబంధించి మనం ఎప్పుడూ Say అన్న పదాన్నే ఉపయోగిస్తాము. ఫలానా వ్యక్తి ఫలానా విధంగా చెప్పాడు లేదా చెప్పింది అనటానికి **Say (said)** అనే పదాన్ని ఉపయోగిస్తాము.

**TELL :** చెబుతున్న వ్యక్తినీ, వింటున్న వ్యక్తినీ ఇద్దరినీ ప్రస్తావించ దలచుకుంటే **tell (told)** పదాన్ని వాడతాము.

**He *said* he wanted to go to town.**

పట్టణానికి వెళ్లాలని అతడు చెప్పాడు.

**They *told* us the dreadful news.**

వారు మాకు భయంకరమైన వార్తలు చెప్పారు.



# GENDER - లింగభేదం

Gender అంటే లింగభేదం. అంటే ఆడ, మగ అనే భేదం. ఈ భేదం living beings (లివింగ్ బీయింగ్స్) ప్రాణులన్నింటిలో ఉంది.

మగవాటిని (masculine gender – మ్యాస్కులైన్ జెండర్) అనీ, ఆడవాటిని (feminine gender – ఫెమినైన్ జెండర్) అనీ అంటారు. కొన్ని మగ, ఆడ, రెండింటికీ చెందుతాయి. వాటిని (Common gender – కామన్ జెండర్) అంటారు.

**Masculine gender** (మ్యాస్కులైన్ జెండర్) అంటే పుంలింగం.

**Feminine gender** (ఫెమినైన్ జెండర్) అంటే స్త్రీలింగం.

**Common gender** (కామన్ జెండర్) అంటే ఉభయలింగం.

ఈ మూడూ కాక, ప్రాణం లేని వాటిని

**Neuter gender** (న్యూటర్ జెండర్) నపుంసకలింగం అంటారు.

**ఉదా:**

**1. Masculine gender (మ్యాస్కులైన్ జెండర్) – పుంలింగం**

| | | | |
|---|---|---|---|
| man, | father, | boy, | Gopal |
| మ్యాన్, | ఫాదర్, | బోయ్, | గోపాల్ |

**2. Feminine gender (ఫెమినైన్ జెండర్) – స్త్రీలింగం**

| | | | |
|---|---|---|---|
| woman, | mother, | girl, | Sita |
| వుమన్, | మదర్, | గర్ల్, | సీతా |

**3. Common gender (కామన్ జెండర్) – ఉభయలింగం**

| | | |
|---|---|---|
| teacher, | student, | friend |
| టీచర్, | స్టూడెంట్, | ఫ్రెండ్ |

# ILLNESS - DISEASE

## ILLNESS

అంటే ఆరోగ్య సమస్య. ఇది ఎక్కువకాలం ఉండవచ్చు లేదా కొద్దికాలం కూడా ఉండవచ్చు. తీవ్రత ఎక్కువ లేదా తక్కువ కూడా ఉండవచ్చు.

He was exempted from military service for illness.

అతను జబ్బు కారణంగా సైనిక సేవ నుండి మినహాయింపు పొందారు.

Illness కు ముందు long, short, serious, mild లాంటి adjectives ఉపయోగించవచ్చును.

He died at the age of 33 after a long illness.

అతడు తన 33వ ఏట సుదీర్ఘమైన జబ్బుతో మరణించాడు.

## DISEASE

అంటే ఇది కూడా ఒక విధమైన ఆరోగ్య సమస్యే. బ్యాక్టీరియా వల్లకానీ, Infections వల్లకానీ వచ్చే సమస్య. Disease ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది.

The refugees were dying off from disease.

శరణార్థులు వ్యాధితో మరణిస్తున్నారు.





# SPELLING RULES - స్పెల్లింగ్ నియమాలు

**1. 'E' Vowel తో అంతమయ్యే పదాలకు ing చేరితే ఆ 'e' vowel పోతుంది.**

eg : live + ing = living, love + ing = loving.

'er' చేరినప్పుడు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది.

eg : love + er = lover, value + er = valuer

అలాగే move + able = movable.

బట్టలకు, తలకు రంగు వేయడం అని అర్థం వచ్చే dye అనే పదానికి, మరణించడం అనే అర్థం వచ్చే die అనే పదంతోను, పొరపాటున కాల్చడం అని అర్థం వచ్చే singe అనే పదానికి, పాడటం అనే అర్థం వచ్చే sing అనే పదంతోను గందరగోళం నివారించడానికి dye, singe పదాలకు మాత్రం 'e' vowel అలాగే ఉంటుంది.

eg : dye + ing = dyeing,
singe + ing = singeing,
age + ing = ageing.

**2. ఏదైనా పదం adverb form లో ఉంటే able, ible లో 'e' vowel పోతుంది.**

eg : comfortable - comfortably
incrediable - incredibly

**3. ఒకే విధంగా పలుకు మాటల spelling చాలా వరకు ఒకే విధముగా ఉండును.**

eg : 1. Referred 2. Preferred

కానీ Suffered అను మాటలో ఒక r మాత్రమే కలదు.

# DEVICE, DEVISE




**DEVICE :** Device అన్నది noun. డివైస్ అంటే ఏదైనా ఒక సాధనం లేక పరికరం లేక చిన్న యంత్రం లాంటిది.

This tiny **device** fits into the palm of your hand.

ఈ చిన్న పరికరం మీ అరచేతిలో సరిపోతుంది.

**DEVISE :** Devise అంటే verb అవుతుంది. దీని అర్థం కల్పించు, రూపొందించు, యోచించు అని.

**Can you devise a means of overcoming the problem?**

**మీరు సమస్యను అధిగమించడానికి ఒక మార్గాన్ని రూపొందించగలరా?**

# EFFECTIVE - EFFICIENT

**Effective** అంటే ఫలితాలు ఇచ్చే అని అర్థం.

**Efficient** అంటే సమర్థమైన, సామర్థ్యం గల అని.

**This medicine is not effective.**

**ఈ ఔషధం గుణం ఇచ్చేది కాదు**

**Every company needs an efficient manager.**

**ప్రతి కంపెనీకి సమర్థుడైన మేనేజర్ అవసరం**

# స్పెల్లింగ్ విషయంలో ఇబ్బంది పెట్టే పదాలు

స్పెల్లింగ్ విషయంలో మనల్ని ఇబ్బంది పెట్టే పదాలు ఇంగ్లిష్‌లో చాలానే వున్నాయి. వాటిలో కొన్ని తెలుగు అర్థాల వివరణలతో

| | |
|---|---|
| **Adapt** | తగిన విధముగా మార్చుడము |
| **Adopt** | దత్తత తీసుకొను |
| **Adept** | నైపుణ్యము, నేర్పరితనము |
| **Adivise** | (సలహా) క్రియా పదంగా ఉపయోగించాలి |
| **Adivice** | (సలహా) వ్యాకరణ పరంగా నామవాచకం అవుతుంది |
| **Altar** | ప్రార్ధనా స్థలంలో వుండే దైవ పీఠం |
| **Alter** | మార్పు |
| **All ready** | సర్వ సన్నద్ధంగా ఉండటం |
| **Already** | అప్పటికల్లా |
| **Antic** | ఇతరులకు నవ్వు తెప్పించే విధంగా ప్రవర్తించడం |
| **Antique** | పురాతన వస్తువు |
| **Artist** | ఏదైనా కళలో నైపుణ్యం వున్న వ్యక్తి |
| **Artiste** | ఏదైనా కళను ఇతరులకు అందించి **money** తీసుకునే వ్యక్తి |
| **Baby** | పిల్లవాడు/పాప |
| **Bobby** | అవివేకి |
| **Bald** | బట్టతల |
| **Bold** | ధైర్యము |
| **Ball** | బంతి |
| **Bawl** | అరుపు |

# DELAY - POSTPONE

**DELAY** అంటే ఆపటం, నిలిపివేయటం, ఆలస్యం చేయటం.

**POSTPONE** ఏదైనా విషయాన్ని తరువాతి కాలానికి వాయిదా వేయడం.

**Delay**

**If symptoms persist, consult a doctor without delay.**

లక్షణాలు కొనసాగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

**Postpone**


**They decided to postpone their holiday until next year.**

తమ సెలవు దినాన్ని వచ్చే ఏడాది వరకు వాయిదా వేయాలని వారు నిర్ణయించుకున్నారు.



ఇంగ్లీషు అక్షరమాలను **alphabet** అని అంటారు. మొదటి అక్షరానికి **Alpha** అని, రెండవ అక్షరానికి **Beta** అని పేరు. అక్షరాలు ఎక్కువగా ఉన్నాయని **Alphabets** అని అనకూడదు.

# NYMPHOMANIA - NYMPHOMANIAC



**Nymphomania** అంటే విపరీతమైన శారీరక వాంఛలు ఉన్న స్త్రీ. అంటే కామవాంఛ అధికంగా ఉన్న స్త్రీ.

**People branded her as one with nymphomania.**

ఆమెకి విపరీతమైన వాంఛలు ఉన్న స్త్రీగా ముద్రవేశారు.

**Nymphomaniac** అంటే విపరీత కామవాంఛలతో బాధపడే స్త్రీ.

**As she is nymphomaniac needs to be avoided.**

ఆమె విపరీత వాంఛలుగల స్త్రీ కాబట్టి దూరంగా ఉండాలి.

**Floor : (ఫ్లోర్)** చదునుగా ఉన్న ప్రదేశాన్ని **Floor** అంటారు. అంటే మనం మనం ఇంట్లో నడిచే ప్రదేశం అన్నమాట.

**Ground (గ్రౌండ్) :** గ్రౌండ్ అంటే ఇంటికి బయట ఉన్న ప్రదేశం అంతా **Ground** అనే అంటారు.

## SINGULAR, PLURAL NUMBERS - ఏక వచనము, బహువచనములు

Number అంటే వచనం అని అర్థము. వచనములు రెండు. **1.** Singular number (ఏకవచనము) **2.** Plural number (బహువచనము). ఒక దానిని గురించి చెబితే singular number అవుతుంది, ఒకదాని కంటె ఎక్కువ వాటిని గురించి చెబితే అది plural number అవుతుంది. ఉదాహరణకు

man (singular) men (plural)

## ఏక వచనాన్ని బహువచనంలోకి మార్చుట

1. సామాన్యంగా singular number nouns కి 's' చేర్చితే plural అవుతుంది.

   rat rats book books

2. ఏక వచనం చివర -s, –ss, –sh, –ch, –y ఉంటే బహువచనంలో 'es' వస్తుంది.

   bus buses bush bush

3. 'o' తో అంతమయ్యే కొన్ని nouns చివర '-es' చేర్చుట వలన బహువచనాలు ఏర్పడతాయి.

   mango mangoes cargo cargoes

4. కొన్ని nouns కి చివర 'o' ఉన్నా, ఒక్క 's' చేర్చితే plurals గా మారతాయి.

   kilo kilos ratio ratios

4. Nouns చివర f గాని fe గాని ఉన్నచో వాటి బహు వచనంలో '-ves' వచ్చును.

   wife wives leaf leaves

# OPPOSITE - APPOSITE

**OPPOSITE** అంటే ఎదురెదురుగా ఉన్న, వ్యతిరేక దిశలో ఉన్న, విరుద్ధమైన అని అర్థం.



The people sitting opposite us looked very familiar.

మా ఎదురుగా ఉన్న వ్యక్తులు మాకు చాలా పరిచయస్తులుగా కనిపిస్తున్నారు.



**APPOSITE** అంటే తగిన, సందర్భోచితమైన, అవసరానికి తగిన అని అర్థము.

This is a very apposite comparison.

ఇది చాలా సరియైన పోలిక.

## Scare - Rare

**Scare** కొరత, చాలా అరుదుగా కనిపించేది.

**Rare** చాలా అరుదుగా సంభవించేది.

**Scare**

Food and fuel were scarce in this region.

ఈ ప్రాంతంలో ఆహారం, ఇంధనానికి కొరత ఏర్పడింది.

**Rare**

That bird is very rare in this country.

ఈ పక్షి ఈ దేశంలో చాలా అరుదు.

# Verbs - Kinds - క్రియలలో రకాలు

క్రియలలో రెండు రకాలున్నాయి.

1) Transitive Verb (ట్రాన్సిటివ్ వెర్బ్ – సకర్మక క్రియ)

2) Intransitive Verb (ఇన్‌ట్రాన్సిటివ్ వెర్బ్ – అకర్మక క్రియ).

**1) Transitive Verb :** (ట్రాన్సిటివ్ వెర్బ్) (సకర్మక క్రియ)

సకర్మక క్రియ object ను తీసుకుంటుంది.

**ఉదా:** Kishore asked me some money

| | | | |
|---|---|---|---|
| s | v | $o_1$ | $o_2$ |
| (కిషోర్ | ఆస్క్‌డ్ | మి | సమ్ మనీ.) |
| కిషోర్ | నన్ను | | కొంత డబ్బు అడిగాడు. |

పై వాక్యంలో asked (ఆస్క్‌డ్–అడిగాడు) అన్నది verb (వెర్బ్–క్రియ). దీనిలో subject ని కనుక్కోడానికి object ని కనుక్కోడానికి ఒక మార్గం ఉంది.

1) Verb కి ముందు who అని గాని, what అని గాని ప్రశ్నవేస్తే వచ్చే జవాబు subject అవుతుంది.

asked - who asked ? - Kishore

ఆస్క్‌డ్ – హూ ఆస్క్‌డ్ ? – కిషోర్

'who' కి జవాబు రాకపోతే what అనే ప్రశ్న వేయాలి. what కి జవాబు వస్తే అది సాధారణంగా ప్రాణం లేనిదవుతుంది. who – ప్రాణం ఉన్నదానికి వర్తిస్తుంది.

# JOURNEY - TRIP - TRAVEL

**Journey** అంటే ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి చేసే ప్రయాణం.

**Trip** అంటే ఒక ప్రదేశం నుండి మరో ప్రేదేశానికి వెళ్ళి తిరిగి రావటం.

**Travel** అంటే సాధారణ అర్థంలో ఉపయోగించే ప్రయాణం.

**I've packed you some food for the journey.**

ప్రయాణం కోసం నేను మీకు కొంత ఆహారాన్ని ప్యాక్ చేసాను.




**We went on a day trip to the seaside.**




మేము సముద్రతీరానికి ఒక రోజు పర్యటనకు వెళ్ళాము.

**Nowadays people travel by plane.**

ఈ రోజుల్లో ప్రజలు విమానంలో ప్రయాణిస్తారు.



# NOUN - నామవాచకము

వ్యక్తులు, జంతువులు, స్థలములు, వస్తువులు మొదలగు వాటి పేర్లను తెలుపు పదమునకు noun అని పేరు. ఇవి ఐదు రకాలుగా ఉంటాయి.

1. Common Noun సామాన్యంగా ఇచ్చిన పేరు.
2. Proper Noun ప్రత్యేకంగా ఇచ్చిన పేరు.
3. Material Noun ఒక పదార్థానికి ఇచ్చిన పేరు
4. Collective Noun ఒక గుంపుకు ఇచ్చిన పేరు.
5. Abstract Noun ఊహాత్మకంగా ఇచ్చిన పేరు.

## 1. Common Noun (కామన్ నౌన్) జాతి వాచకం

సామాన్యంగా ఇచ్చిన పేరు. girl, mountain, king, tree, chair, boy. వీటిని common nouns అంటాం. ఎందుకంటే ఇవి అన్ని ఒక తరగతికి చెందిన వ్యక్తులు, వస్తువులు, వృక్షాలు మొదలైనవి. అంటే సామాన్యంగా ఇచ్చే పేర్లను కామన్ నౌన్స్ అంటాం. girl అంటే బాలిక. ఈమె ఏ బాలికైనా కావచ్చును. కాబట్టి girl అనేది ఏ బాలికకైనా సామాన్యంగా ఇచ్చిన పేరు.

## 2. Proper Noun (ప్రాపర్ నౌన్) సంజ్ఞావాచకం

ఒక ప్రత్యేకమైన పేరు పెట్టి పిలిచే మనిషిగాని, స్థలంగాని, వస్తువుగాని ప్రాపర్ నౌన్ అవుతుంది. పై girls నే తీసుకుందాం. ఈ బాలికకు ప్రత్యేకమైన పేరు ఇద్దాం. ఉదాహరణకు Sita. Sita అని పిలిస్తే సీతా అనే బాలిక పలుకుతుంది. ఇది ప్రాపర్ నౌన్. ప్రాపర్ నౌన్ రాసినప్పుడు ఎల్లప్పుడూ పదం మొదటి అక్షరం Capital Letter నే ఉపయోగించాలి.

## NOUN, GENDER - నామవాచకము, లింగభేదము

Nouns లోను, వాటికి బదులుగా వాడే Pronouns లోను మగ, ఆడ భేదాలున్నాయి. (ప్రాణం ఉన్నవాటిలో)

1. మగవాటిని – Masculine gender (పుం. లింగము)
2. ఆడవాటిని – Feminine gender (స్త్రీ. లింగము)
3. రెండింటికి చెందిన వాటిని–Common gender (ఉభయ లింగము)
4. ఆడ, మగకానివి (ప్రాణం లేనివి) – Neuter gender (నపుంసక లింగము)

**ఉదా :**

a) Masculine gender (పుంలింగము) : Man, Boy, Father, King.
b) Feminine gender (స్త్రీ. లిం) (పై వాటికి) : Woman, Girl, Mother, Queen.
c) Neuter Gender (నపుంసక లింగము) : Table, chair, glass, house.
d) Common gender (ఉభయ లింగము) : I, you, they, friend, teacher.
e) బలముగల వాటిని Masculine గాను, లేని వాటిని Feminine గాను చెబుతారు.

**a) పూర్తిగా పదము మారి లింగ భేదము ఏర్పడేవి :**

| Masculine Gender | Feminine Gender |
|---|---|
| Man | Woman |
| Boy | Girl |
| drake | duck |
| Father | Mother |
| Brother | Sister |
| Husband | Wife |
| Son | Daughter |

# ARTICLES - ఉపపదాలు

**A, an, the లను Articles అంటారు. ప్రతి నామ వాచకానికి ముందు ఏదో ఒక ఆర్టికల్ ఉండాలి. వీటిని ఇంగ్లీషు భాషలో ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలి. Articles రెండు రకములు.**

1. **Indefinite Articles** : *a, an.*
2. **Definite Article** : *the.*

**Vowls** (అచ్చులు) స్వరంతో ప్రారంభమయ్యే పదాల ముందు 'an' అన్న article వాడాలి. **Consonant** (హల్లు) స్వరంతో ప్రారంభమయ్యే పదాల ముందు 'a' వాడాలి. ఇది సాధారణ నియమం. ఈ క్రింది ఉదాహరణలు గమనించండి.

**e.g. an ant, an egg, an orange,**
**an ink bottle, an umbrella.**

పై పదాలు అచ్చులు (a,e,i,o,u) తో ప్రారంభమయినవి కాబట్టి 'an' అనే article చేర్చటం జరిగింది.

అయితే ఈ రూల్‌కు ఒక మినహాయింపు కూడా ఉంది. కొన్ని పదాలలో మొదటి అక్షరం 'h' ఉన్నప్పటికి ఆ పదం sound (ధ్వని) మాత్రం ‘హ’తో కాకుండా ‘ఆ’ (అచ్చు) తో ప్రారంభమౌతుంది. అలాంటి పదాల ముందు కూడా 'an' ఉంచాలి. ఈ క్రింది ఉదాహరణను చూడండి.

**e.g. an honest, an honourable person, an hour**

కొన్ని పదాలు vowel (అచ్చులు) లతో ప్రారంభమైనప్పటికి వాటి ఉచ్చారణ మాత్రం consonants (హల్లులు) లకు సంబంధించినదిగానే ఉంటుంది. అలాంటి పదాల ముందు 'a' అనే ఆర్టికల్ మాత్రమే వాడాలి.

**BEACH** అంటే సముద్రపు ఒడ్డు. ఒడ్డు ఇసుకతోను, గులకరాళ్ళతోను ఉండు ప్రదేశం. ఈ ప్రదేశం ఆడుకోవటానికి అనువుగా ఉంటుంది.

**SHORE** అంటే **sea** కు గానీ, **lake** కుగానీ, **wide river** కుగానీ ఒడ్డున ఉండే ప్రదేశం.

**COAST** అంటే **land** కు **sea** కు మధ్య ఉండే ప్రదేశం (తీరం).

**Beach**

**We collected shells on the beach.**

మేము బీచ్‌లో షెల్స్‌ను సేకరించాము.

**Shore**

**The ship clung to the shore.**

ఓడ ఒడ్డులో కూరుకుపోయింది.

**Coast**

**How long is the journey to the coast?**

తీరానికి ఎంతదూరం ప్రయాణించాలి?



# Customer - Client



**Customer**

ఖాతాదారుడు

**Client** కక్షిదారు

**Customer** అంటే దుకాణం నుండి కొనేవాడు.

**Client** అంటే ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ వృత్తి నిపుణుడైన ఒక వ్యక్తి నుండి లేదా సంస్థ నుండి ధనమును ఇచ్చి సేవలను పొందేవాడు అని అర్థము చెప్పవచ్చును.

**We aim to maintain high standards of customer care.**

ఖాతాదారుల సేవలో అధిక ప్రమాణాలను పాటించటాన్ని మేము లక్ష్యంగా పెట్టుకొన్నాము.

**He refused to reveal the identity of his client.**

అతను తన కక్షిదారు యొక్క గుర్తింపును తెలుపుటకు నిరాకరించాడు.



# DIMINUTIVES - సూక్ష్మార్థక నామవాచక పదములు

అల్పతరమైన వస్తువులను తెలుపు నామవాచక పదములను ఆంగ్ల భాషలో "Diminutives" అని అంటారు. అసలు పదములో కొన్ని అక్షరములను తొలగించుట లేదా చేర్చుటద్వారా ఈ diminutives ఏర్పడును. సాధారణముగా 'let', 'et', 'ing' మున్నగు suffix (అంత్య ప్రత్యయము)లను చేర్చుట ద్వారా ఈ పదములు పుట్టుచున్నవి.

| Original word (అసలు పదము) | Diminutive (సూక్ష్మార్థక పదము) |
|---|---|
| Anklet (కాలి చీలమండ) | Anklet (పాద ఆభరణమైన అందె) |
| Arm (చేయి) | Armlet (చేతి కడియము) |
| Babe (బిడ్డ) | Baby (ముద్దుబిడ్డ) |
| Book (పుస్తకము) | Booklet (బుల్లిపుస్తకము) |
| Brook (సెలయేరు) | Brooklet (కొండవాగు) |
| Bull (ఆబోతు) | Bullock (ఎద్దు) |
| Cabin (పెట్టె) | Cabinet (చిన్నపెట్టె) |
| Car (బండి, రథము) | Chariot (రథము) |
| Cat (పిల్లి) | Kitten (పిల్లికూన) |
| Change (మార్పు) | Changling (మార్చివేయబడిన) |
| Circle (వృత్తము) | Circlet (చిన్న వృత్తము) |
| Cock (కోడిపుంజు) | Chicken (కోడిపిల్ల) |
| Crown (కిరీటము) | Coronet (చిన్న కిరీటము) |
| Dame (స్త్రీ) | Damsel (పడుచుపిల్ల) |
| Duck (బాతు) | Duckling (బాతుపిల్ల) |

# Write in, Write with

write in, write with ఎప్పుడు ఉపయోగిస్తారో పరిశీలిద్దాం.

**WRITE IN**



Ink విషయం వచ్చినప్పుడు in వాడుతారు.

He writes *in* blue ink.

She writes *in* black ink.

Gopal writes with a black point pen.

My brother writes with a fountain pen.

# Wish to know - Wish I knew

I *wish to know* his name.

అంటే నాకు అతని పేరు తెలుసుకోవాలని ఉంది అని అర్థము.

I *wish I knew* what he was feeling inside.

అంటే అతను మనసులో ఏమనుకుంటున్నాడో తెలీదు, తెలిసి ఉంటే బాగుండేది అని అర్థము.



# VERB - క్రియ

చేతలను, స్థితులను, కలిగి యుండుటను తెలియజేయు వచనములను క్రియలు (verbs) అందురు. క్రియలలో Main verbs, Helping verbs అని రెండు రకాలున్నాయి. Main Verbs కి ఒక నిర్దిష్టమైన అర్థం ఉంటుంది. కాని సహాయక క్రియ Main verb కి ముందు చేరినప్పుడు అర్థంలోను, కాలంలోను బేధం ఉంటుంది.

చేయు పనులనుబట్టి, వాటి స్వభావమను అనుసరించి క్రియలను ఎనిమిది రకాలుగా విభజించారు. అవి 1.Transitive Verb (సకర్మక క్రియ) 2. Intransitive Verb (అకర్మక క్రియ) 3.Finite Verb (సమాపకక్రియ) 4. Infinitive Verb (అసమాపక క్రియ) 5.Weak Verb (దుర్బల క్రియ) 6. Strong Verb (ప్రబల క్రియ) 7.Principal Verb (ముఖ్య క్రియ) 8. Auxiliary Verb (సహాయక క్రియ).

**1. Transitive Verb** : కర్త (subject) చేయు పనియొక్క ప్రభావమును – 'కర్మ' (object) కు చెందునట్లుగా ఉపయోగించబడు క్రియలను .... Transitive Verbs (సకర్మక క్రియలు) అని అంటారు. అనగా .... కర్మ సాయముచే అర్థము ఇచ్చు క్రియలు.

**Eg : Veni gives juice to her guests**

**వేణి ఆమె యొక్క అతిథులకు పండ్లరసములను ఇస్తుంది.**

ఈ వాక్యములో 'కర్త' (Veni) చేసిన పని. ఇచ్చుట (gives). ఈ క్రియ her guests (ఆమె యొక్క అతిథులకు) అను కర్మకు చెందినది.

**2. Intransitive Verb :** కర్మ సహాయము లేకుండానే అర్థమునిచ్చు క్రియలను Intransitive Verbs (అకర్మక క్రియలు) అని అంటారు.

# రెగ్యులర్ అండ్ ఇర్రెగ్యులర్ వెర్బ్స్
# REGULAR AND IRREGULAR VERBS

## Regular Verbs : (రెగ్యులర్ వెర్బ్స్)

Present tense Verb కి 'ed', చేర్చితే Past tense లేక Past Participle ఏర్పడితే ఆ Verbs ని Regular Verbs అంటారు.

| Ex: Pr.T | Past.T | P P |
|---|---|---|
| Walk | Walked | Walked |
| Talk | Talked | Talked |
| Wash | Washed | Washed |

Present tense లోను, Past tense లోను, Past Participle లోను మూడు రకాలుగా form అయితే ఆ Verbs ని Irregular Verbs అంటారు.

| Ex: Pr.T | Past.T | PP. |
|---|---|---|
| Come | Came | Come |
| Sit | Sat | Sat |

క్రింద మూడు రకాల Irregular Verbs యివ్వబడ్డాయి.

**1) క్రింది Verbs లో Present tense, Past tense, Past Participle రూపాలు ఒకేలా ఉంటాయి.**

| | Present tense | Past tense | Past Participle |
|---|---|---|---|
| 1. | Let | Let | Let |
| 2. | Shut | Shut | Shut |

# DIRECT AND INDIRECT SPEECHES
# ప్రత్యక్ష భాషణ మరియు పరోక్ష భాషణ

ఒకరు చెప్పిన మాటలను ఎలాంటి మార్పు లేకుండ మరల చెప్పినయెడల అది Direct Speech అగును.

1. **Rama said, "I am going to school".**
2. **My teacher said to me, "Read your lessonsevery day".**
3. **Your father said to the little girl, "What is your name?"**

ఒకరు చెప్పిన మాటలను కొంత మార్పు చేసి అదే అర్థము వచ్చునట్లు మరొకరు చెప్పిన ఎడల Indirect speech లేక Reported Speech అగును.

1. **Rama said that he was going to school.** *(Indirect)*
2. **My teacher advised me to read my lessons every day.** *(Indirect)*
3. **Your father asked the little girl what her name was.** *(Indirect speech)*

Direct Speech లోని వాక్యములను Indirect Speech లోనికి మార్చుటకు ఈ క్రింద కొన్ని general rules ఇవ్వబడినవి.

## సాధారణ నియమములు

1. Simple Present అన్నది Simple Past గా మారుతుంది.
2. Present continuous అన్నది. Past continuous గా మారుతుంది.
3. Present Perfect అన్నది Past Perfect గా మారుతుంది.
4. Future Tense లో వాడిన Shall అన్నది should గా మారుతుంది, అలాగే will అన్నది would (should) గా మారుతుంది.

# TENSES - కాలాలు

**Tense అంటే కాలము.** ఒక పదం అర్థం కావాలంటే ఆ పదంలోని క్రియ ఏ కాలంలో జరిగిందో తెలుసుకోవాలి. పని ఇప్పుడు జరుగుతూ ఉందా? అప్పుడే జరిగిపోయిందా? జరగబోతుందా ? ఈ విధంగా జరిగే కాలనిర్ణయాన్ని Tense అంటారు. ఇంగ్లీషు భాషలో Tense కు విశేష ప్రాధాన్యత ఉన్నది. ఇంగ్లీషు భాష నేర్చుకోవాలంటే ఈ Tense ను చాలా బాగా తెలుసుకోవాలి. అప్పుడే ఆంగ్లంపై పట్టు సాధించగలం.

**ఇంగ్లీషు భాషలో Tenses మూడు రకములు. అవి**

**1. Present Tense (వర్తమాన కాలము)**

**2. Past Tense (భూత కాలము)**

**3. Future Tense (భవిష్యత్ కాలము)**

మరల వీటిలో ఒక్కొక్కదానికి నాలుగు దశలు ఉంటాయి.

| | |
|---|---|
| **Present Tense** | **Simple Present Tense**<br>**Present Continuous Tense**<br>**Present Perfect Tense**<br>**Present Perfect Continuous Tense** |
| **Past Tense** | **Simple Past Tense**<br>**Past Continuous Tense**<br>**Past Perfect Tense**<br>**Past Perfect Continuous Tense** |
| **Future Tense** | **Simple Future Tense**<br>**Future Continuous Tense**<br>**Future Perfect Tense**<br>**Future Perfect Continuous Tense** |

# PRESENT PERFECT TENSE

ఇప్పుడిప్పుడే ముగిసిన పనిని తెలుపుటకు Present Perfect Tense న ఉపయోగింతుము. Just అనే word తో కూడా ఉపయోగించాలి. ఉదా:

1. ఇప్పుడిప్పుడే నేనొక ఉత్తరము వ్రాసియున్నాను
   **Just now I have written a letter**

2. ఆయన ఇప్పుడిప్పుడే కాఫీ తీసికొనియున్నాడు
   **He has taken coffee just now**

**గమనిక :** ముందు have గాని has గాని యుండును. దాని వెంట అసలు verb past participle లో నుండును (అంటే verb యొక్క మూడవ రూపం). ఈ క్రింది పట్టికలో have, has లు ఎచ్చట వస్తాయో చూపబడింది.

| | |
|---|---|
| I<br>you<br>plural subject | ***have*** |
| he<br>she<br>it<br>singular<br>IIIrd person | ***has*** |

అంటే ఈ Tense లో మొదటగా Subject తరువాత have గాని has గాని ఆ తరువాత main verb యొక్క past participle రూపం

**You came here when I was writting a letter**

నేను ఉత్తరం వ్రాస్తుండగా నీవు ఇక్కడకు వచ్చావు.

**I had written the letter by the time you came.**

నీవు వచ్చేసరికి నేను ఉత్తరం వ్రాసేశాను.

*(Past Perfect Tense)*

## FUTURE TENSE

**I will write letter to you soon**

నేను నీకు వెంటనే ఉత్తరం వ్రాస్తాను.

*(Simple Future Tense)*

**I will be writting the letter by 5$^{O'}$ Clock in the evening.**

నేను సాయంత్రం 5 గంటలకల్లా ఉత్తరం వ్రాస్తుంటాను.

*(Future Continuous Tense)*

**I will have written the letter by 6$^{O'}$ Clock**

నేను 6 గంటలకల్లా ఉత్తరం వ్రాసేస్తాను.

*(Future Perfect Tense)*

**I will have written the letter by the time you come here.**

నీవు ఇక్కడికి వచ్చేసరికి నేను ఉత్తరం వ్రాసేసి ఉంటాను.

### Exclamatory Sencences!!

ఆశ్చర్యార్థక పదాలను వాడేటప్పుడు

(exclamatory sencences)

ఆశ్చర్యాన్ని మన స్వరంలో,

ముఖంలో కూడా వెలిబుచ్చాలి.


**What a pity !**



# INVENT - DISCOVER

**Invent (ఇన్వెంట్):** ఇదివరకు లేని దానిని కొత్తగా సృష్టించడం. అలెగ్జాండర్ గ్రాహంబెల్ టెలిఫోన్‌ని కొత్తగా కనిపెట్టాడు. అది అంతకు ముందు లేదు. అంటే కొత్తగా కనిపెట్టబడింది.

**Alexander Grahem Bell invented the telephone.**



**Discover (డిస్కవర్) :** ఇదివరకు ఉన్న దానినే కనుక్కోవడం. అంటే ఇది కొత్తగా కనిపెట్టినది కాదు.

**Coloumbus discovered America.**



# THE SENTENCE - వాక్యము

మనం రాసేటప్పుడుగాని, మాట్లాడేటప్పుడుగాని కొన్ని పదాల్ని వాడతాం. ఆ పదాల సముదాయమే వాక్యం అవు తుంది. అయితే ఆ పదాల్ని ఒక క్రమపద్ధతిలోనే ఉపయోగించాలి. ఎలాగ పడితే అలాగ ఉపయోగిస్తే వాక్యానికి అర్థం ఉండదు.

**ex : Good is boy the**

మంచి ఉన్నాడు అబ్బాయి ఆ.

పైవి పదాలే. ఆ పదాలను ఉపయోగించాం. కాని సరియైన క్రమంలో ఉపయోగించకపోవడం వల్ల దానికి అర్థం లేదు.

**The boy is good.**

**ఆ అబ్బాయి మంచివాడు.**

తెలుగులోను, ఇంగ్లీషులోను పదాల కూర్పులో తేడా ఉంది. "ఆ అబ్బాయి మంచివాడు" అని తెలుగులో అంటాం. ఇంగ్లీషు వాక్యాన్ని తెలుగులోకి మార్చితే –

ఆ అబ్బాయి మంచివాడై ఉన్నాడు.

అని అర్థం వస్తుంది. పదాల్ని కూడా ఏ పదాన్ని ఏ సందర్భంలో ఎలా వాడాలో చూడాలి. ఎందుకంటే ప్రతి పదం ఒక భాషా భాగం కదా ? ప్రతి part of speech కి వాక్యంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రత్యేకమైన పని కూడా ఉంది. దాని ననుసరించి పదాల్ని వాడాలి. ఉదాహరణకి తెలుగులో Verb సాధారణంగా చివర్లో ఉంటుంది. కాని ఇంగ్లీషులో మధ్యలో ఉంటుంది.

**Ravana was killed by Rama**

**రావణుడు రామునిచే చంపబడెను.**

ఇచ్చట Subject స్థానములో ఉన్న Ravana killed అనే action ను తీసుకున్నాడు కాబట్టి ఈ వాక్యము Passive Voice లో ఉన్నది అని చెప్పబడును. ఈ పట్టికను చూడండి.

| | sub | verb | object |
|---|---|---|---|
| Active Voice | Rama | killed | Ravana |
| Passive Voice | Ravana | was killed | by Rama |

పై పట్టికలో Active Voice లో subject స్థానములో రాముడు ఉండగా, Object స్థానములో Ravana రావణుడు ఉన్నాడు. అదే Passive Voice లో Object స్థానములో ఉన్న రావణుడు Subject స్థానములోకి వచ్చాడు.

ఒక పదానికి అర్ధము Active Voice లోను, Passive Voice లోను ఒకే విధంగా ఉంటుంది. అర్ధములో మార్పు ఏమీ ఉండదు. Expression లోనే మార్పు ఉంటుంది.

**మరో ఉదాహరణ :**

**I like coffee**
**s v o**

పై వాక్యంలో like అనేది verb. మొదటగా verbని వాక్యంలో ఎక్కడుందో తెలుసుకోవాలి. పనిని తెలియజేసే పదమే verb. తరువాత ఆ పనిని చేసే వారెవరో తెలుసు కోవాలి. అంటే ఆ పనిని చేసేవారు subject అవుతుంది. Subjectని తెలుసు కోవడానికి ఒక పద్ధతి ఉంది. Verbని

# CALENDAR - CALENDER - COLANDER

**Calendar** అంటే నెల, తేదీ, వారం మొదలైన వివరాలు తెలిపే పట్టి.

**Calender** అంటే బట్ట, కాగితం మొదలైన వాటిని మడతపెట్టే యంత్రము.

**Colander** అంటే వంట చేసేటప్పుడు కూరగాయలని కడుగటానికి వాడే పాత్ర.

**CALENDAR**

**Do you have last year's calendar?**




మీ వద్ద గత సంవత్సరపు కాలండర్ ఉందా?

**Calender used in the paper making industry.**

కోలాండర్ కాగితం తయారీ పరిశ్రమలో ఉపయోగిస్తారు.

**Use a colander to strain the vegetables.**శ్రీ



కూరగాయలను వడకట్టడానికి కోలాండర్ ఉపయోగించండి.

# DEGREES OF COMPARISON

Adjective అంటే గుణాన్ని తెలియజేసేది. ఇద్దరు లేక అంత కంటే ఎక్కువ మంది వారి యొక్క గుణాన్ని బట్టి సరి పోల్చటం comparison అంటారు. ఇలా Compare చేయడంలో adjectives యొక్క forms లో మార్పు ఉంటుంది. ఈ adjectives నే Degrees of Comparison అంటారు. Adjectives కు కొన్ని adverbsకు degrees వుండును. ఇవి మూడు విధములు :

**1. Positive degree :** ఒకరిని లేక ఒక వస్తువును తెలియ జేయునపుడు ఉపయోగింపబడును.

**ఉదా : Rama is a tall boy.**

**2. Comparative degree :** ఇద్దరు వ్యక్తులను, లేక రెండు వస్తువులను మాత్రమే పోల్చునపుడు ఉపయోగించబడును.

**ఉదా : Rama is taller than Bharat.**

**3. Superlative degree :** ముగ్గురు వ్యక్తులు లేకమూడు వస్తువులుగాని, అంతకంటే ఎక్కువగాని పోల్చవలసినపుడు ఉపయోగించబడును.

ఉదా : **Rama is the tallest of all the boys.**

ప్రతి adjective కి ఈ మూడు degrees ఉంటాయి.

| Positive degree | Comparative degree | Superlative degree |
|---|---|---|
| Tall | taller | tallest |
| Short | shorter | shortest |
| Small | smaller | smallest |
| Big | bigger | biggest |

# "Wh" తో మొదలయ్యే వాక్యాలు (ప్రశ్నార్థకాలు)

ఒక స్టేట్‌మెంట్‌ను ప్రశ్నార్థక వాక్యంగా మార్చాలంటే ఆ వాక్యములోనున్న సహాయ క్రియను subject ముందు ఉంచాలి. అయితే specific questions వెయ్యాలంటే "Wh" సహాయం తప్పనిసరి. 'Wh' తో ప్రారంభమయ్యే వాక్యాలు ప్రశ్నార్థక వాక్యాలవుతాయి. Who, what, which, whose, when, where, why, how మొదలైనవి. How తో 'wh' తో ప్రారంభం కాకపోయినా, w,h లు ఉన్నాయి. ఇప్పుడీ పదాలు ప్రశ్నార్థక వాక్యాలుగా ఎలా ఉపయోగ పడతాయో చూడండి. 'Who' అనే ప్రశ్నావాచక పదమును మనుషులను ఉద్దేశించి వాడవలెను.

## 1. Who (ఎవరు ?)

★ అతడు ఎవరు ?

Who is he?

★ ఆమె ఎవరు ?

Who is she ?

★ నేను ఎవరు ?

Who am I ?

★ వారు ఎవరు ?

Who are they ?

★ ఎవరికి తెలుసు ?

Who knows ?

# BLUNDER - ERROR - MISTAKE

**Blunder** అంటే అజాగ్రత్తగా చేసిన పెద్ద తప్పు.

**Error** అంటే ఏదైనా విషయాన్ని తప్పుగా చేయడం, తప్పిదం.

**Mistake** దైనందిన వ్యవహారంలో జరిగే తప్పు. ఇవి సాధారణంగా జరుగుతూ ఉంటాయి.

## BLUNDER

**I've made an awful blunder.**

నేను భయంకరమైన తప్పు చేశాను.



## ERROR

**Your essay is full of errors.**

మీ వ్యాసం లోపాలతో నిండి ఉంది.




## MISTAKE

**I made the mistake of giving him my address.**

నేను అతనికి నా చిరునామా ఇవ్వడంలో తప్పు చేశాను.



# SHORT ANSWERS - స్వల్ప సమాధానాలు

సంభాషణకు పనికివచ్చే స్వల్ప సమాధానాలు

★ అవును.
Yes / Of course.

★ కాదు.
No.

★ కావచ్చు.
May be.

★ కాకపోవచ్చు.
May not be.

★ సరే / అలాగే.
Alright. O.K.

★ ఏమీ లేదు.
Nothing.

★ పరవాలేదు.
It's all right

★ అలాగే కానీ.
Let it be so.

★ అలాగయితే
If so.

★ లేకపోతే
If not.

★ ముమ్మాటికీ నిజం.
Quite right.

★ నిజంగా.
Certainly, Indeed.

★ అంతే.
That's all.

★ చాలా ఆలస్యం అయింది.
It's too late.

★ నేనూఅలాగే అనుకున్నాను.
I think so.

★ నేనూఅలాగే ఆశిస్తున్నాను.
I hope so.

★ నేను నమ్మను.
I don't believe.

★ నేనలా నమ్మడం లేదు.
I don't believe so.

★ అలా అనిపించడం లేదు.
It doesn't seem so.

★ అలా కనిపించడం లేదు.
It doesn't appear so.

★ అలాగే అనిపిస్తుంది.
It seems so.

# MASCULINE GENDER, FEMININE GENDER
# పుంలింగం, స్త్రీలింగం

| Masculine Gender<br>పుంలింగం | Feminine Gender<br>స్త్రీలింగం |
|---|---|
| Author (గ్రంథకర్త) | Authoress (గ్రంథకారిణి) |
| Administrator (కార్యనిర్వాహకుడు) | Administratrix (కార్యనిర్వాహకురాలు) |
| Bachelor (బ్రహ్మచారి) | Maid (కన్య) Spinster (అవివాహిత) |
| Baron (భూస్వామి) | Baroness (భూస్వామిని) |
| Buck (మగపావురం) | Doe (ఆడపావురం) |
| Bull/Ox (ఎద్దు) | Cow (ఆవు) |
| Count (ప్రభువు) | Countess (ప్రభువు భార్య) |
| Cock (పుంజు) | Hen (పెట్ట) |
| Czar (రష్యా ప్రభువు) | Czarina (రష్యా ప్రభువు భార్య) |
| Colt (మగ గుర్రపు పిల్ల) | Filly (ఆడ గుర్రపు పిల్ల) |
| Cock-sparrow (మగ పిచ్చుక) | Hen sparrow (ఆడ పిచ్చుక) |
| Dog (మగ కుక్క) | Bitch (ఆడ కుక్క) |
| Drake (మగ బాతు) | Duck (ఆడబాతు) |
| Drone (మగ తేనెటీగ) | Bee (ఆడ తేనెటీగ) |
| Duke (ప్రభువు) | Duchess (ప్రభువు భార్య) |
| Emperor (చక్రవర్తి) | Empress (చక్రవర్తిని) |
| Executor (నిర్వాహకుడు) | Executrix (నిర్వాహకురాలు) |

# COLLECTIVE NOUNS – గుంపుల పేర్లు

| | | |
|---|---|---|
| An army of soldiers | - | సైనిక దళం. |
| An assembly of divines | - | వేదాంతుల సభ. |
| A band of musicians | - | గాయకుల బృందం. |
| A band of robbers | - | దొంగల ముఠా. |
| A batch of pupils | - | విద్యార్థుల జట్టు. |
| A battery of guns | - | తుపాకుల సమూహం. |
| A battery of cells | - | విద్యుద్ఘటాల శ్రేణి. |
| A bevy of girls | - | బాలికల సమూహం. |
| A bevy of ladies | - | స్త్రీల సమూహం. |
| A board of directors | - | డైరక్టర్ల సంఘం. |
| A boque of flowers | - | పూలగుత్తి |
| A bunch of flowers | - | పూలగుత్తి |
| A brigade of cavalry | - | గుర్రపుదళం |
| A brigade of infantry | - | పదాతిదళం. |
| A broad side of guns | - | తుపాకుల వరుస. |
| A brood of chickens | - | కోడిపిల్లల గుంపు. |
| A brotherhood of monks | - | సన్యాసుల సంఘం. |
| A budget of letters | - | ఉత్తరాల కట్ట. |
| A bunch of fruits | - | పండ్లగెల |
| A bunch of grapes | - | ద్రాక్ష గుత్తి. |
| A bunch of keys | - | తాళపు చెవుల గుత్తి. |
| A bundle of sticks | - | కట్టెల మోపు. |

# SEIZE - SIEGE - CEASE



**Seize** అంటే పట్టుకొను, గుంజుకొను, ఆక్రమించుకొను, దొంగిలించిన సామగ్రిని స్వాధీనం చేసుకొను ఇలా అనేక అర్థాలు ఉన్నాయి.

**The police seized the drugs.**

పోలీసులు మత్తుమందును స్వాధీనం చేసుకొన్నారు.



**Siege** అంటే ముట్టడించడం, నాలుగు వైపులా మోహరించడం అని అర్థం.

**The police sieged the building in which naxalites were living.**

నక్సలైట్లు ఉన్న ఇంటిని నాలుగు వైపులా పోలీసులు చుట్టుముట్టారు.



**Cease** అంటే ఆపివేయడం, ఆగడం.

**The man ceased to listen to my words.**

అతను నా మాటలు వినటం ఆపివేశాడు.

# MULTIPLES - గుణకములు

| | | |
|---|---|---|
| ఒకసారి | once | (వన్స్) |
| ఒకటి | single | (సింగిల్) |
| రెండుసార్లు | twice | (ట్వైస్) |
| రెండు రెట్లు | double | (డబుల్) |
| మూడుసార్లు | thrice | (త్రైస్) |
| మూడు రెట్లు | triple | (ట్రిపుల్) |
| నాలుగుసార్లు | four times | (ఫోర్ టైమ్స్) |
| నాలుగు రెట్లు | four fold | (ఫోర్ ఫోల్డ్) |
| అయిదుసార్లు | five times | (ఫైవ్ టైమ్స్) |
| అయిదు రెట్లు | five fold | (ఫైవ్ ఫోల్డ్) |
| ఆరుసార్లు | six times | (సిక్స్ టైమ్స్) |
| ఆరు రెట్లు | six fold | (సిక్స్ ఫోల్డ్) |
| ఏడుసార్లు | seven times | (సెవెనె టైమ్స్) |
| ఏడు రెట్లు | seven fold | (సెవెన్ ఫోల్డ్) |
| ఎనిమిదిసార్లు | eight times | (ఎయిట్ టైమ్స్) |
| ఎనిమిది రెట్లు | eight fold | (ఎయిట్ ఫోల్డ్) |
| తొమ్మిదిసార్లు | nine times | (నైన్ టైమ్స్) |
| తొమ్మిది రెట్లు | nine fold | (నైన్ ఫోల్డ్) |
| పదిసార్లు | ten times | (టెన్ టైమ్స్) |
| పది రెట్లు | ten fold | (టెన్ ఫోల్డ్) |
| ఇరువది | score | (స్కోర్) |
| వందసార్లు | hundred times | (హండ్రెడ్ టైమ్స్) |

## PROVERBS & SAYINGS - సామెతలు, లోకోక్తులు

★ నిరుత్సాహంతో దేనిని సాధించలేము.

**Nothing was ever achieved without enthusiasm.**

★ అత్యాశపరుడు దేనినీ సాధించలేడు.

**He who follows two hares catches neither.**

★ చేతల వల్ల వ్యక్తి గుణగణాలు తేటతెల్ల మవుతాయి.

**A tree is know by its fruit.**

★ అతి చిన్న రంధ్రమైనా సరే పెద్దనౌకను ముంచేస్తుంది.

**A small leak will sink a great ship.**

★ డబ్బు మంచి సాధనే కాని మంచి లక్ష్యం కాదు.

**Money is a good servant but a bad master.**

★ అవసరాలు పెరిగితే ఆవిష్కరణలు పెరుగుతాయి.

**Necessity is the mother of invention.**

★ ఉత్సాహం లేనిదే దేనినీ సాధించలేము.

**Nothing is gained without enthusiasm.**

★ ఐకమత్యం వల్ల నిలబడతాము. విభజనవల్ల విడిపోతాము.

**United we stand, divided we fall.**

★ ఉయ్యాల ఊపే చెయ్యే ప్రపంచాన్ని పాలిస్తుంది.

**The hand that rocks the cradle rules the world.**

★ పెరిగే అవసరం నుండే ఆవిష్కరణలు ఆవిర్భవిస్తాయి.

**Necessity is the mother of invention.**

★ ఋణదాతగాను ఉండకు, ఋణగ్రస్థునిగాను మిగలకు.

**Neither a borrower not a lendor be.**

**If you do not go early, / you will not get the ticket.**

Unless చోట 'if' ఉంచి, go అనే verb ని do + go గా మార్చి, ఆ రెండింటి మధ్య 'not' ఉంచాలి. Sentence యొక్క రెండవ భాగంలో మార్పు లేదు.

3. If .... not కాకుండా వాక్యంలో ఒక్క 'if' మాత్రమే ఉంటే unless ని ఎలా ఉపయోగించాలి? ఉదాహరణ చూడండి.

**If you call me, / I will come.**

నీవు నన్ను పిలిస్తే, నేను వస్తాను

దీనిలో 'not' అనే వ్యతిరేకార్థక పదం లేదు. దీనిని unless ఉపయోగించి రాస్తే –

**Unless you call me, / I will not come.**

'If' ఉన్నచోట unless వచ్చింది, రెండవ భాగంలో not వచ్చింది.

## Though ; – but ; in spite of

Though (దో – అయినప్పటికీ)

**Though he is ill, he attended the office.**

అతనికి జబ్బుగా ఉన్నా, అతడు ఆఫీసుకు హాజరయ్యాడు

దీనిని in spite of ఉపయోగించి వాక్యాన్ని రాస్తే –

**In spite of his illness, / he attended the office.**

అర్థం ఒకటే.

**జరిగిన మార్పులు :**

1. Though స్థానంలో in spite of (ఇన్ స్పైట్ ఆఫ్) వచ్చింది.

# MEMORIES - MEMOIRS

**MEMORIES** అంటే గతకాలపు జ్ఞాపకాలు.

**MEMOIRS** అంటే గ్రంథస్థం చేసిన లేక చలనచిత్రంగా నిర్మించిన జ్ఞాపకాల సంపుటి.

**I had happy memories of my school.**

నా పాఠశాల గురించి నాకు సంతోషకరమైన జ్ఞాపకాలు ఉన్నాయి.

**He published his memoirs on the Second World War.**

అతను రెండవ ప్రపంచ యుద్ధంపై తన జ్ఞాపకాలను ప్రచురించాడు.



**Let** : ఈ పదం యొక్క అర్థం "అనుమతించండి" అని. ఈ పదాన్ని వాక్యంలో ఉపయోగించినప్పుడు దీని తరువాత **Subject** రూపం రాదు. **Object** రూపం వస్తుంది. దీనిని వాక్యం యొక్క **Passive voice** రూపంలో కూడా వాడతారు. దీనిని సూచనలు, లేక సలహాలివ్వడానికీ, చేద్దామా, వెళదామా మొదలైన భావాలకి వాడతాం.

**Let us be good.** మనం మంచిగానే ఉందాం.

# సంభాషణకు ఉపయోగపడే కొన్ని పదాలు

| | |
|---|---|
| get some coffee | కాస్త కాఫీ పట్టుకురా |
| get off | పో |
| mind your business | నీ పని చూసుకో |
| lock the door | తలుపు తాళం వేయి |
| I believe so | నేను అలాగే అనుకుంటున్నాను |
| have some tea | కాస్త టీ తీసికో |
| have your breakfast | ఉదయకాలపు భోజనము తీసికో |
| sorry for the delay | ఆలస్యానికి క్షమించు |
| sorry to disturb you | ఇబ్బంది కలిగించినందుకు మన్నించు |
| I am sorry | నన్ను క్షమించు |
| please remind me | దయచేసి నాకు గుర్తుచేయండి |
| leave it | వదిలివేయి |
| let us go | మనము వెళదాము |
| let us play | మనము ఆడుదాము |
| let me go | నన్ను పోనీ |
| let him cry | అతనిని ఏడవనీ |
| let them shout | వాళ్ళను అరవనీ |
| let them close the door | వాళ్ళు తలుపులు మూసుకోనీ |
| shall I take leave of you | నేను సెలవు తీసికొనా |
| shall we move ? | మనము బయలుదేరుదామా... |
| see you later | తరువాత కలుద్దాము |

## IMAGINARY - IMAGINATIVE



**IMAGINARY** : **ఊహాత్మకమైన.**

**IMAGINATIVE** : **ఊహాశక్తి గల.**

**Imaginary** అంటే ఊహాత్మకమైన అని, వాస్తవంగా లేనిదీ, ఊహలో మాత్రమే ఉన్నదీ అని.

The story is wholly **imaginary.**

**కథ పూర్తిగా ఊహాత్మకమైనది.**

**Imaginative** అంటే ఊహాశక్తి గల అని.

Artists and writers are **imaginative** persons.

**కళాకారులు, రచయితలు ఊహాశక్తి గల వ్యక్తులు**

## Must / Ought to

**ఈ రెండు పదాలకీ "తప్పక" అనే అర్థం వస్తుంది. ఒకదానికి బదులు ఇంకొకటి వాడవచ్చును.**

**A full cup must be carried steadily.**

**పూర్తిగా నిండి ఉన్న కప్పును స్థిరం(జాగ్రత్త)గా తీసుకెళ్లాలి.**

**Ought** తో పాటు **to** కూడా వాడాలి. **'Ought to'** అంటే తప్పనిసరిగా చేయాలి, వెళ్లాలి మొదలైనవి.

**You ought to work harder.**

**నీవు మరింత కష్టపడి పనిచేయాలి.**

# కొన్ని తెలుగు పదాలు వాటికి సమానమైన ఆంగ్లపదాలు

| | | |
|---|---|---|
| చిటికె వేయటం | = | snap the fingers |
| నీకు తెలుసా ? | = | do you know? |
| నీకు తెలియదా ? | = | don't you know? |
| నీ బాధేంటి ? | = | your complaint? |
| తట్టుకోవడం, భరించడం | = | withstand |
| చెట్లు వంటివి ఎండిపోవుట | = | wither |
| సంతాప సభ | = | condolence meeting |
| కారణ జన్ముడు | = | born for a purpose |
| వెనువెంటనే | = | immediately after |
| తీరిక లేక పనుల మీద తిరుగుట | = | be on the go |
| ఒక దానికి సంబంధించి | = | in respect of |
| విశాల భావాలు ఉన్న | = | liberal in values |
| మరీ పిచ్చిగా మోజు పడటం | = | be crazy about |
| అగ్నికి ఆహుతి | = | go up in flames |
| చైతన్యంతో ఊగిపోవటం | = | Vibrant |
| రంగులరాట్నం | = | merry-go-round |
| నివురగప్పిన నిప్పు | = | smouldering fire |
| శిథిలావస్థ | = | dilapidated state |
| ఒక్క గుక్కలో మింగటం | = | swallow in a gulp |
| ఆర్థిక మాంద్యం | = | economic slow down |

# కొన్ని తెలుగు వాక్యాలకు ఆంగ్ల అనువాదములు

★ ప్రస్తుతకాలంలో ఇంగ్లీషు నేర్చుకోడం చాలా అవసరం.

**It's most necessary to learn English these days.**

★ నువ్వు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను.

**I hope you will recover soon.**

★ నీకు ఒంట్లో బాగులేదని మీ తమ్ముడు చెప్పాడు.

**Your younger brother told me that you are unwell.**

★ మనం అతనితో అలా మాట్లాడి ఉండకూడదు.

**We should not have talked to him like that.**

★ అతడు నాకు తెలియచేసి ఉండవలసింది.

**He should have informed me.**

★ నా దగ్గర డబ్బుంటే నేను ఖర్చుపెట్టి ఉండేవాడిని.

**If I had money, I would have spent it.**

★ నీవు నన్ను పిలిచి ఉంటే, నేను వచ్చి ఉండేవాడిని.

**If you had invited me, I would have come.**

★ దొంగ వాళ్ల ఇంట్లో వస్తువుల్ని దొంగిలించి ఉండవచ్చు.

**The thief might have stolen articles in their house.**

★ మీరు మా చెల్లిని ఇంతకుముందే చూసి ఉండవచ్చు.

**You might have seen my younger sister previous.**

★ అతడు ఈ పాటికి బయలుదేరి ఉండవచ్చు.

**He might have started by this time.**

★ అతడు చెప్పిన దానిలో కొంత నిజం ఉండవచ్చు.

**There may be some truth in what he says.**

# Apostrophe(') ఉపయోగించకూడని పదాలు

**Ours, yours, hers, its, theirs అనే పదాలకు Apostrophe(') ఉపయోగించకూడదు.**

| Wrong | Right |
|---|---|
| Your's sincerely | Yours sincerely<br>మీ మనః పూర్వకముగా |
| These actions of our's | These actions of ours<br>ఈ పనులు మావి. |
| This idea is her's | This idea is hers.<br>ఈ ఆలోచన ఆమెది. |
| It's nature | Its nature<br>దాని యొక్క ప్రవర్తన. |
| These poultry farms are their's | These poultry farms are theirs<br>ఈ కోళ్ళ పరిశ్రమలు వారివి. |

## Helping verbs - సహాయక క్రియలు

is (ఈజ్); am (యామ్); are (ఆర్); was (వజ్); were (వర్); has (హేజ్); have (హేవ్); had (హేడ్); do (డూ); does (డజ్); did (డిడ్); can (కెన్); could (కుడ్); will (విల్); would (వుడ్); shall (షల్); should (షుడ్); may (మే); might (మైట్); must (మస్ట్) మొదలైనవి.

# PHOBIAS - మహా భయాలు

Phobia అంటే భీతి, విపరీత భయం, రసపిచ్చి అని అర్థం. కొన్నింటిని చూచినా, తలచుకొన్నా అసహజమైన, అహేతుకమైన, విపరీత భీతి కలగటమే Phobia. ఈ క్రింద కొన్ని phobias ఇవ్వబడ్డాయి.

| | | |
|---|---|---|
| Ablutophobia | – | Bathing (స్నానము వలన భయం) |
| Acarophobia | – | Sourness (పులుపు వలన భయం) |
| Achulophobia | – | Darnkness (చీకటి వలన భయం) |
| Acousticophobia | – | Noise (ధ్వని వలన భయం) |
| Acrophobia | – | Heights (ఎత్తు వలన భయం) |
| Aeronausipobia | – | Vomting (వాంతి వలన భయం) |
| Aerophobia (or) Petrophobia | – | Aeroplanes (విమానాలవలన భయం) |
| Agliophobia | – | Pain (బాధ వలన భయం) |
| Agrophobia | – | Open Sapaces (బహిరంగ ప్రదేశాల వలన భయం) |

# MANIAS - ఉన్మాదములు

ఉన్మాదము అంటే  ఒక విషయము లేక వస్తువును గురించిన తీవ్రమైన అనియంత్రిత ఆసక్తి, గాఢ అనురక్తి, కొన్ని పరిస్థితులలో తీవ్ర ప్రేరణ, తరచుగా మారే అభిప్రాయాలతో ఉండే ఒక రకమైన మానసిక అవ్యవస్థ స్థితిగా చెప్పవచ్చును.

| | | |
|---|---|---|
| alchol | సారా, బ్రాందీ మొ. | dispomania<br>సురాపానోన్మాదము |
| anglo | ఆంగ్లేయులు,<br>ఆంగ్ల సంస్కృతి | anglomania<br>ఆంగ్లేయోన్మాదము |
| books | పుస్తకములు | bibliomania<br>గ్రంథోన్మాదము |
| bridges | వంతెనలు | gephyromania<br>సేతోన్మాదము |
| cats | పిల్లులు | ailuromania<br>మార్జాలోన్మాదము |
| crowds | జనసమూహాలు | demonania<br>సమూహోన్మాదము |
| deadbodies | మరణించిన శరీరాలు | necromania<br>శవోన్మాదము |
| death | మరణము | thanatomania<br>మరణోన్మాదము |

| | | |
|---|---|---|
| **Maritricide** | (మ్యారిటీసైడ్) | - భర్తను హత్యచేయటం, పతిహంతకి |
| **Matricide** | (మాట్రిసైడ్) | - మాతృహత్య, మాతృహంతకుడు |
| **Olicide** | (ఓలిసైడ్) | - అండాలను నిర్మూలించటం |
| **Patricide** | (పాట్రిసైడ్) | - పితృహత్య, పితృహంతకుడు |
| **Parricide** | (పార్రిసైడ్) | - తల్లిలేక తండ్రి హత్య, తల్లి లేక తండ్రిని చంపినవాడు. |
| **Pesticide** | (పెస్టిసైడ్) | - చీడపీడల నాశని |
| **Regicide** | (రెజిసైడ్) | - రాజహత్య, రాజహంతకుడు |
| **Sororicide** | (సోరోరీసైడ్) | - సహోదరి హత్య |
| **Suicide** | (సూసైడ్) | - ఆత్మహత్య, ఆత్మ హంతకుడు |
| **Spermicide** | (స్పెర్మిసైడ్) | - వీర్యనాశని |
| **Uxoricide** | (యుక్జోరిసైడ్) | - భార్యా హత్య, భార్యాహంతకుడు |
| **Vericide** | (విరిసైడ్) | - వైరస్‌లను నిర్మూలన చేయటం |
| **Vermicide** | (వెర్మిసైడ్) | - పురుగులను, కీటకాలను నిర్మూలించటం |

## couple తర్వాత of

రెండు అనే అర్థంలో వాడినప్పుడు couple తర్వాత of వస్తుంది.



**I've seen her a couple of times before.**

నేను ఇంతకు ముందు రెండుసార్లు ఆమెను చూశాను.

**I have a couple of things to do now.**

నేను ఇప్పుడు రెండు పనులు చేయవలసి ఉన్నది.

**a couple of men**

పురుషుల జంట.

# Flowers - పువ్వులు



**Chrysanthemum**
చామంతి



**Cobra Flower**
నాగమణి పువ్వు



**Crocus**
కుంకుమపువ్వు



**Daisy**
చిన్న చామంతి



**Gold Flower**
సంపెంగ



**Shoe Flower**
మందార



**Jasmine**
మల్లెపువ్వు



**Lotus**
తామర పువ్వు



**Lilly**
కలువ పువ్వు



Swaddled Babies
స్వాడిల్డ్ బేబీస్



Parrot Flower
ప్యారట్ ఫ్లవర్



Monkey Orchid
మంకీ ఆర్కిడ్



Naked Man Orchid
నేకెడ్ మ్యాన్ ఆర్కిడ్



Snapdragon and its Skull
స్నాప్‌డ్రాగన్ అండ్ ఇట్స్ స్కల్



Lady's Slipper Orchid
లేడీస్ స్లిపర్స్ ఆర్కిడ్

**Incorrect :** He is both a writer as well as singer

అతడు రచయిత మాత్రమే కాకుండా గాయకుడు కూడా.

**Correct :** He is both a writer and a singer

అతడు రచయిత, గాయకుడు.

**Both** అనే పదం వచ్చినప్పుడు **as well as** ఉపయోగించరాదు. ఇద్దరు వ్యక్తులుగాని రెండు వస్తువులు గురించి గాని చెప్పినప్పుడు **both** ఉపయోగించాలి. **both** వచ్చినప్పుడు **'and'** ను ఉపయోగించలి.

# CASUAL - CAUSAL

**CASUAL** అంటే అనుకోకుండా సంభవించేది, బాధ్యతా రాహిత్యం, అశ్రద్ధ చేయటం మొదలైనవి ముఖ్యమైన అర్థాలు.

**CAUSAL** కారణానికి, ఫలితానికి సంబంధించినది.

**He was wearing casual clothes.**

అతను సాధారణ బట్టలు ధరించాడు.





**There is no causal connection between birth and achievement.**

జన్మకి, విజయానికి మధ్య ఏమీ కార్యాచరణ సంబంధం లేదు.

## No other, Rather

**No other, Rather** ఈ పదాల తరువాత 'than' వస్తుంది.

**No other than Krishna did this help.**

ఈ సహాయం కృష్ణుడు చేశాడు తప్ప వేరేవాడు కాదు.

**I would rather die than beg.**

నేను చావనైనా చస్తానుగానీ దేహీ అనను.

# Eager - Earnest

**EAGER** బాగా ఆతృతతో ఉండటం.

**EARNEST** మనస్సులోఆతృత ఉన్నప్పటికీ నిగ్రహంతో గంభీరంగా ఉండటం.

**Eager**

**He was eager to get into politics.**

అతడు రాజకీయాల్లోకి రావాలని చాలా ఆతృతతో ఉన్నాడు.

**Earnest**

**Raju was in earnest conversation with a young girl.**

రాజు ఒక యువతితో ఉత్సుకత కలిగించే సంభాషణలో ఉన్నాడు.





Diamond
వజ్రం



Emerald
పచ్చ



Topaz
పుష్యరాగం



Gem
రత్నం



Garnet
కెంపు

## Since అనే Preposition కు అప్పటి నుండి అనే అర్థం

**Since** మరియు **for** అనేవి **perfect tense** లో ఉపయోగిస్తారు.

**Since** అనేది **point of time** ను సూచిస్తుంది.

**Since then he had treated her with total respect.**
అప్పటి నుండి అతను ఆమెను పూర్తిగా గౌరవంగా చూశాడు.

**Since then she had not seen him.**
అప్పటి నుండి ఆమె అతన్ని చూడలేదు.

# వివిధ రకాల కార్లు



**VINTAGE CAR**

1904 నుండి 1930 వరకు ఉత్పత్తి అయిన ప్రాచీన కార్లు.



**CLASSIC CAR**

డిజైనింగ్‌లోను, ఇంజనీరింగ్‌లోను విశిష్టమైన కార్లు.



**SALOON CAR**

సామాను పెట్టుకోవడానికి డిక్కీ ఉండి నలుగురిని తీసుకువెళ్లే కారు.



**ESTATE/STATION WAGON CAR**

లగేజి పెట్టుకోవడానికి ఎక్కువ స్థలం ఉండే ఈ కార్లు సెలూన్ కార్ల వంటివే.

# Gestures - సంజ్ఞలు, అభినయాలు




**Thumbs Up**

(Friendly gesture for approval) అంగీకారాన్ని తెలియజేసే సంజ్ఞ




**Ssshh!**

'ఉష్' అనేది నిశ్శబ్దంగా ఉండమని సంజ్ఞ.



**V for victory**

విజయానికి సంకేతంగా ఈ సంజ్ఞను పరిగణిస్తారు.



**4-leaved clover**

(Brings good luck) నాలుగు ఆకులుగల ఒక విధమైన గడ్డిని దగ్గర పెట్టుకుంటే అదృష్టం కలసి వస్తుందని ఒక కమ్మకము.